# ఘోరం ఘోరం!! ఘైసలక!!

ర.చ.న

**పెనుగాలి** హోరు తీవ్రమైంది.

ఆ గాలికి తట్టుకొని నిలబడటానికి చెట్లు ప్రయత్నిస్తున్నాయి. కొన్ని నిస్సహాయంగా నేల కొరుగుతున్నాయి. ఉరుములు మెరుపులతో ప్రకృతి విలయ తాండవం చేస్తోంది.

పశుపక్ష్యాదుల ఆక్రందనలు ఆ హోరులో మమేకమై పోతుంటే, ఇండ్లలోని జనం మళ్ళీ తుఫాను ఉపద్రవం వస్తుందేమోనని భయంతో గిజగిజలాడిపోతున్నారు.

అర్ధరాత్రిదాకా ప్రకృతి స్వైర విహారం చేసింది. హోరు జోరు తగ్గిపోయి సన్నగా చినుకులుమాత్రం రాలుతున్నాయి.

ప్రకృతి గర్జనలకుసైతం చలించకుండా డాబామీద గదిలో గురకలు కొడుతూ నిద్రపోతున్నాడు పాపారావు. అతని భార్య రత్నాలు పైకప్పుకేసి గుడ్లప్పగించి కొరివిదయ్యంలాకూచుంది, భర్త పక్కనే! 'పాపం, ఎన్ని మట్టి మిద్దెలు కూలిపోయాయో' ఎన్ని పూరి గుడిసెలు ఎగిరిపోయాయో అనుకుంది జాలిగా. 'ఇందాకటి గాలి దెబ్బకు తమ ఆవుల కొట్టం మీది రేకులు కూడా చెల్లాచెదరై పోయి ఉండొచ్చు. కాని ఈయన కిదేం మొద్దు నిద్ర అనుకుంటూ భర్త ముఖంలోకి చూసింది రత్నాలు.

"త...త...తల ...క ...క...కాయ... అమ్మో ... తియ్యొద్దు ... నీకు దండం పెడతాను ..."

నిద్రలోనే చేతులు జోడించి కలవరింతలతో ఎగిరెగిరి పడుతున్నాడు పాపారావు, మంచం మీద.

రత్నాలు భయంతో వణికిపోయింది. 'ఇదెక్కడి ఖర్మరా నాయనా' అనుకుంది మనసులో! మూడు నెలల నుంచి అదే వరస! ఆయన కలవరించిన ప్రతి సారీ తన నెత్తురు భయంతో పిడచకట్టుకు పోతూంది. ఆ తలకాయేమిటో, దండం పెట్టటమేమిటో అంతా అయోమయం! తెల్లవార్లూ తనకో శిక్ష అయిపోయింది.

తలకాయ... అమ్మో? తలకాయ .. తియ్యొద్దు ... దండం పెడతాను .. అమ్మో..."

ఉండీ ఉండి కలవరించటం పాపారావుకు తెలీని అలవాటు. అది వినలేక చెవులు చిల్లు పడటం రత్నాలు గ్రహపాటు.

"ఏమండీ ... ఏమండోయ్ ... ఏమిటి కలవరిస్తున్నారు?" కాస్త గట్టిగానే తట్టి లేపింది భర్తను.

ఉలిక్కిపడి లేచాడు పాపారావు "ఆఁ ఏమిటి—ఏమిటి?" అంటూ.

"ఏమిటంటూ రేమిటి న బొంద! ఏమిటా కలవరింతలు! ఏమిటా బండ నిద్ర? గుండె లవిసేట్లు బయట గాలి వాన అదరగొడుతుంటే మీరేమో తలకాయ తియ్యొద్దంటూ ఒకటే చెవిలో పోరు!" కోపంగా అంది రత్నాలు.

"ఆఁ! తలకాయ!! ఏం తలకాయ, ఎవరి తలకాయ? నాకేం తెలీదుగాని వోర్మానుకుని పడుకో నువ్వు." కసురుకుని మళ్ళీ పడుకున్నాడు పాపారావు.

"ఏం తెలీదంటారేమిటి? మూడు నెలల నుంచి గుండెలో రైళ్ళు పరుగెత్తిస్తూ! మీ నిద్రకి కలవరింతకి తుపానొచ్చినా ఆటంకం కలగలేదంటే మిమ్మ ల్నేమనుకోవాలి?"

అక్కసు వెళ్ళబోసింది రత్నాలు మొదటిసారిగా.

"మూణ్ణాల్లనుంచి కలవరిస్తున్నానా? మరి నాతో అన్లేదేం?" అన్నాడు ఆశ్చర్యంగా.

"ఏం అనమంటారు? ముక్కోపులు, నన్నే చాదస్తురాలిగా జమకట్టి తిట్టి పోయటమేగా మీరు చేసేది."

రత్నాలు రుసరుసలాడింది.

"ఇవ్వాళే మయింది నీకు?"

"ఏమీ అవలేదు! గుండెలు ఆగిపోయేంత పనయింది! ఒకవైపు గాలివాన హోరు, లోపల మీ కలవరింతపోరు! ఏ ఆపది భరిస్తుందండీ? ఏమయితే అదవుతుందని మిమ్మల్ని గట్టిగానే కొట్టి లేపాను!" అంది రత్నాలు ధైర్యం కూడదీసుకుని.

పాపారావుకు భార్య మీద ఆగ్రహం కలగలేదు. ఎంత బాధపడిందో అను కున్నాడు. అసలు మూడు నెలల నుంచి తన కలవరింతల్ని ఎలా తట్టుకుందో! తలకాయ ... తియ్యొద్దు ... దండం పెడతా ... తలకాయ ... తియ్యొద్దు... ఎంత భయంకరమైన కలవరింత! కొంపతీసి తన గుట్టు కాస్త రట్టయిపోదుకదా! అమ్మో!

పాపారావు బలవంతంగా కళ్ళు మూసుకుని పడుకున్నాడు. కళ్ళ ముందున్న కటిక చీకట్లో మెరుస్తున్న తలకాయ అతని మనసును గతించని గతంలోకి వెళ్ళేసింది.

ఇప్పుడు సుషుప్తి రత్నాలు వంతు అయితే, జాగారం పాపారావును వరించింది.

● ● ●

మూడు రోజుల తర్వాత పొద్దున్నే వూడిపడ్డ మామగారిని చూసేసరికి పాపారావు తుళ్ళిపడ్డాడు. అయినా నిభాయించుకుని పరామర్శ చేశాడు నవ్వుతూ.

"ఆఁ! అందరూ కులాసాయేనండీ! మీ ఆరోగ్యం బాగుండలేదని అమ్మాయి మీ పాలేరుతో కబురు పెడితే, చూసిపోదామని వచ్చాను" అన్నాడు శంభయ్య కూతురు తెచ్చిన నీళ్ళ చెంబు అందుకుంటూ.

పాపారావు ఆశ్చర్యపడ్డాడు! 'తనకేం రోగం! నిక్షేపంగా ఉంటే! రత్నాలు భలేపని చేసిందే! తను రోజూ కలవరిస్తూ హడలగొడుతుంటే జబ్బు చేసిం దనుకుందేమో! తనతో మాట మాత్రం చెప్పకుండా ఏకాయెకి తండ్రిని పిలిపించటమేనా?'

"నా కే జబ్బు లేదు, మామగారూ! మరి మీ అమ్మాయి అలా ఎందుకు కబురు పెట్టిందో?" అన్నాడు, భార్య వంక చురచుర చూస్తూ పాపారావు.

"జబ్బంటే శారీరకంగా కాదనుకోండి! ఏదో గాలిచేష్ట బాపతయి ఉంటుంది. ఇటువంటి రోగాలకు మందులూ మాకులూ పనికిరావండీ!" అన్నాడు శంభయ్య మందేమిటో చెప్పకుండా.

పాపారావు కంగారు పడిపోయి — "గాలిచేశేష్టేమిటి మామగారూ! నన్నే దయ్యం పట్టలేదు" అన్నాడు బింకంగా.

"దయ్యాల సంగతి మనకేం తెలు

సండీ! అని ఒకసారి పట్టుకున్నాయంటే బతికినన్నాళ్ళు పీడించి పిప్పి చేస్తాయి. కొత్తలోనే ఏదో వైద్యం చేయించుకోవటం శ్రేయస్కరం..."

శంభయ్య రోగ నిర్ణయం చేశాడు అప్పుడే. పాపారావుకు తల తిరిగిపోయింది.

"దయ్యం లేదు, భూతం లేదు, మావఁగారూ! మీరు అనవసరంగా ఇరకాటంలో పడేస్తున్నారు."

"సరే, దయ్యం కాదు! ఒప్పుకుంటాను! మరేమిటో చెప్పండి."నిలదీశాడు శంభయ్య.

"అస లేమీ లేకపోతే ఏం చెప్పమంటారు?"

పెరిగింది. ఆయ నొచ్చి కూతుర్ని ఏం ఉద్ధరిస్తాడో? అభయమిస్తున్నాడు గొప్పగా!'

"అయితే మీ ఉద్దేశం నాకు దయ్యం పట్టిందనా?" అన్నాడు పాపారావు.

"ఉద్దేశం కాదండీ—పూర్తి నమ్మకం! అందుకే మా వూర్లో జోగుల్ని సాయంత్రికి రమ్మని చెప్పే వచ్చాను" అన్నాడు శంభయ్య మంచం మీద పడుకుంటూ.

పాపారావు గుండె బేజారయిపోయింది! జోగులు మహా అసాధ్యుడు! చుట్టుపక్కల గ్రామాల్లో పేరుమోసిన భూతవైద్యుడు! చూడటానికి మొరటుగానూ ఉంటాడు. వైద్య విధానం బహు ఒక్కటేసి మంత్రం పఠించాడంటే ఎంతటి మొండిదయ్యమయినా సరే పారిపోవాల్సిందే! అన్ని ఏర్పాట్లు చేశాను! ఇవాళ అర్ధరాత్రి వైద్యం ప్రారంభిస్తాడు జోగులు"అన్నాడు శంభయ్య, అల్లుడు మళ్ళీ నోరెత్తకుండా.

• • •

"అన్ని సిద్ధంగా ఉన్నట్లేగా?" అడిగాడు జోగులు వైద్యం ప్రారంభించడానికి అరగంట ముందు.

"ఆఁ ఆఁ... నిమ్మకాయలు వంద... కొబ్బరికాయలు వంద ... రెండు ప్యాకెట్ల అగరొత్తులు ... కిలో పసుపు. కిలో కుంకుమ. అన్నీ తయారుగా అన్నాడు జోగులు, పాపారావు ఎక్కడా కనపడకపోతే.

"డాబామీ దున్నాడు. రావని భీష్మించుకుని కూచున్నాడు. ఈ వూరి మునసబుగారిని, కరణంగారిని, సర్పంచ్‌ని కూడా ఆహ్వానించాను. కాసేపట్లో వాళ్ళూ వస్తారు. అప్పుడు పాపారావుని క్రిందికి దింపొచ్చు! ఈలోగా నువ్వు తయారవు" అన్నాడు శంభయ్య.

పది నిమిషాల్లో జోగులు వేషం మార్చుకుని భయంకర రాక్షస స్వరూపం ధరించాడు. తెచ్చిన పసుపు కుంకుమల్లో సగానికి పైగా అతని శరీరానికే పులుముకున్నాడు. బిళ్ళగోచీ తప్ప ఒంటికి మరో



"ఇదీ వరస,నాన్నా! ఏమిటండీ అంటే ఏం లేదంటారు. కలవరింతలు చూడపోతే రాత్రికి రాత్రికి ఉధృతమైపోతున్నాయి. మూడు నెలల నుంచి కంటి మీద కునుకు లేకుండా చేస్తూ కూడా అసలు సంగతి దాచి బుకాయించటం నేర్చుకున్నారు."రత్తాలు పమిటచెంగుతో కళ్ళొత్తుకుంటూ బాధ వ్యక్తం చేసింది.

"వూరుకోమ్మా! ఏడవకు—నేనొచ్చానుగా." శంభయ్య కూతుర్ని వోదార్చాడు.

ఒళ్ళంతా చిరచిరలాడింది పాపారావుకు. మామగారి మీద సర్రువకోపం మోటుగానూ ఉంటుంది.

"ఎందుకు; మామత్తారూ, తొందరపడ్డారు?" అన్నాడు పాపారావు ఏడుపు ముఖం పెట్టి.

"మీరంతే అంటారు! రాత్రి నిద్ర లేక భయంతో చస్తుంది నేను! ఇంతలో ఏం పోయిందని అంత ఇదవుతారు? భూతవైద్యం చేయించుకుంటే అనుమానం తీరిపోతుందిగా!" రత్తాలు అవకాశాన్ని జారిపోనివ్వ దలుచుకోలేదు.

"అవునండీ! మన జోగులు హస్తవాసి చాలా గొప్పదండీ. వేపమండతో ఉన్నాయి. ఇంకేమైనా మరిచిపోతే చెప్పు" అన్నాడు శంభయ్య.

"పావు కిలో కర్పూరం. అర కిలో సాంబ్రాణి మాటేమిటి?" జోగులు చికాకు పడ్డాడు.

"అవికూడా తెప్పించాలేవయ్యా?"

"మరి మేకపోతో?"

"అదీ రెడీగానే ఉంది. బ్రహ్మాండమైన పోతు. తొండపి నుంచి తెప్పించాను. దొడ్లో కట్టేసుంది" అన్నాడు శంభయ్య నవ్వుతూ.

"మీ అల్లుడేడీ ఇంతకూ?"

ఆచ్ఛాదనం లేదు. సాధ్యమైనంత గుబురుగా తల వెంట్రుకల్ని విస్తరింప జేసుకున్నాడు.

అనుకున్నట్లుగానే మరి కాసేపటికి గ్రామ పెద్దలు రానే వచ్చారు. వాళ్ళ ముగ్గుర్నీ తీసుకుని శంభయ్య డాబా మీదికి వెళ్ళాడు. ముసుగుతన్ని పడుకున్న పాపారావు వాళ్ళ అడుగుల చప్పుడు విని గబుక్కున లేచి కూచున్నాడు.

"ఏం పాపారావ్! క్రింద అంతా సిద్ధంగా ఉంటే నువ్వేమిటి తయారవకుండా ఇలా పడుకున్నావు?" అని అడి

గాడు కరణం.

''ఇంతా ఖర్చు చేసి శ్రమపడుతోంది నీ కోసమే గదోయ్'' అన్నాడు మునసబు.

''దేనికయినా పట్టు విడుపు లుండాలి. నీ మొండితనం వల్ల ఎంత మంది బాధపడుతున్నారో తెలుసా! లే—లేచి తొందరగా సిద్ధం కావయ్యా'' అంటూనే పాపారావు రెక్క పట్టుకుని లేవదీశాడు సర్పంచు.

పాపారావు ప్రాణం విలవిల్లాడింది! అందర్ని ఎదిరించే సాహసం లేక మంచం దిగి వాళ్ళ వెంటే క్రిందికి దిగిపోయాడు.

చకచక స్నానం చేయించటం, వేష ధారణ చేయించటం, నడి మంచం మీద ఆసీనుడ్ని కావించటం పదినిమిషాల్లో జరిగి పోయింది. నిమిత్తమాత్రుడే అయ్యాడు పాపారావు.

గదిఅంతా ధూపంతో నిండిపోతోంది. పసుపు కుంకుమలు జోగులు చేతుల్లో తూర్పారయిపోతున్నాయి. క్రమక్రమంగా పూనకంలోకి వెళ్ళిపోయాడు. రెండు చేతుల్లో దండిగా వేపమండలు పట్టుకున్నాడు.

మంత్రోచ్చాటన, వేపమండల వీర విహారం పోటీపడి సాగిపోతుంటే అక్కడ చేరిన పెద్దలు శంభయ్య, రత్తాల్లు సంతోష తరంగాల్లో తేలిపోతున్నారు.

పాపారావుకు నరకంలో మగ్గిపోతు న్నట్లుగా ఉంది. ఒక్కో దెబ్బకు దయ్యం వదలి పోవటం మాట అటుంచి, ఒక్కో ఎముక నుగ్గునుగ్గయి, ఒళ్ళంతా పిండి ముద్దవుతుంటే, అరవడానికి కూడా ఓపిక లేక స్థాణువులా ఉండి పోయాడు పాపారావు.

కార్యక్రమం పూర్తి కావడానికి గంట కాలం పట్టింది. అతిథులు వెళ్ళి పోయారు. పాపారావు శరీరాన్ని తుడిపి శుభ్రం చేసి, డాబామీదికి చేర్చారు శంభయ్య,రత్తాలు. పాపారావు అమాంతం మంచం మీదికి విరుచుకు పడ్డాడు. శంభయ్య క్రిందికి దిగిపోతూ — 'నువ్విక్కడే పడుకోని రాత్రికి మళ్ళీకలవరిస్తాడేమో గమనించవమ్మాయ్'' అని చెప్పాడు.

రత్తాలు 'సరే' నని అక్కడే నిలబడి పోయింది.

శంభయ్య క్రిందికి దిగిపోయాడు.

● ● ●

ఆ రాత్రి, మర్నాటి రాత్రి కూడా పాపారావు ప్రశాంతంగా నిద్రపోయినట్లు చెప్పింది రత్తాలు, మూడో రోజు పొద్దున్నే.

శంభయ్య, జోగులు పాపారావువైపు చూశారు సంతృప్తి వ్యక్తం చేస్తూ.

పాపారావు తల వంచుకున్నాడు.

''జోగులూ, నీ మేలు మరిచిపోలే నోయ్! అమ్మాయి దిగులు పోగొట్టావ్'' అన్నాడు శంభయ్య.

''మనచేతుల్లో ఏమైనదా శంభయ్యా.'' జోగులు గర్వంగా చూస్తూ అన్నాడు.

''అమ్మాయ్ రత్తాలూ, తమల పాకులూ వక్కలూ పట్టుకురా! జోగులు దక్షిణ సమర్పించుకుందాం'' అన్నాడు శంభయ్య.

పాపారావు ఆలోచిస్తూ కూర్చు న్నాడు.

రత్తాలు ఆకులూ, వక్కలూ తెచ్చి ఇచ్చింది తండ్రికి.

శంభయ్య జేబులోనుంచి నూట పద హారు రూపాయలు బయటికి తీశాడు.

జోగులు కళ్ళు జిగేల్ మన్నాయి! 'ఒక్కసారే నూటపదహార్లు! తన భూత వైద్య జీవితంలో యాభై దాటిచ్చిన వాడు ఒక్కడులే డంతవరకూ! ఎంతైనా శంభయ్య ఔదార్యం గొప్పదే!' అను కున్నాడు.

తండ్రి జోగులుకి దక్షిణ సమ ర్పించుకోగానే రత్తాలు కూడా కృత జ్ఞతలు చెప్పుకుంది.

''జోగులు పెదనాయనా, నా సంసారం నిలబెట్టావు! ఆయన్ని రక్షిం చావు. ఈ రెండు రాత్రులూ హాయిగా నిద్రపోయానంటే అంతా నీ చలవే! మా అల్లుడు కూడా ఒళ్ళు మరిచి పడుకున్నా రంటే నమ్మండి'' అంది గుండెలోని బరువంతా దిగిపోయిన సంబరం ప్రక టిస్తూ.

''పిచ్చితల్లీ! నాదేముందమ్మా! ఆ దేవి కటాక్షం'' అన్నాడు జోగులు, చేతి సంచీ చంకన పెట్టుకుంటూ.

''నువ్వెళ్ళు, జోగులూ. నేను సాయం త్రికి వస్తాలే! అన్ని సంగతులూ మా ఇంటి దానికి చెప్పు'' అన్నాడు శంభయ్య.

పాపారావు ఇక ఆపుకోలేకపోయాడు తమకాన్ని! జోగులు వెళ్ళిపోతే తను అసలు సంగతి చెప్పినా ప్రయోజన ముండదు! చేతనయినంతలో కడిగిపారే స్తేనే గాని తనకూ మనశ్శాంతి చేకూ రదు. మరీ అంత మూర్ఖత్వమా!


''అయ్యా, జోగులుగారూ! మా మామగారు మూర్ఖంగా బోలెడు డబ్బు వదలించుకున్నాడు, పాపం కూతురు కోసం! మీరేదో ధాం ధూం అని ఎగిరి పడుతూ నా ఒళ్ళంతా వాయగొట్టారు. ఆ దెబ్బలకి మొన్న రాత్రంతా నిద్ర పట్టక నొప్పులతో జాగారం చేశాను. పలక్కుండా పడుకున్నంత మాత్రాన మైమరచి నిద్రపోయా ననుకుంది రత్తాలు! ఇక రాత్రిమాటంటారా? నిజంగానే సుఖంగా, గుండె మీద చెయ్యేసుకుని ఆదమరిచి నిద్ర పోయాను. అందుచేతనన్నుపట్టినదయ్యం వదలిపోయిందని మీరు చంకలు గుద్దు కుంటున్నారు. కాని అదంతా అబద్ధం! నాకు దయ్యం పట్టలేదు — దాన్ని మీరు తరిమి కొట్టలేదు! బలవంతంగా నా వీపు మీద వేప మండల్ని విరగ గొట్టారు, మా వాళ్ళ మూఢనమ్మకాన్ని ఆసరా చేసుకుని. అసలు విషయంవినండి. మూడు నెలల క్రితం మా వూర్లో జరిగిన హత్య కేసు విషయం మీకు తెలుసుకదా! దానితో నాకు లేని సంబంధం చుట్టుకుంది. ఆ రోజు రాత్రి మూడు గంటలకు రెండో ఆట సినిమా చూసి టౌన్నుంచి వస్తుంటే మా వూరి పొలి మేరల్లో రాముడు ఎదురయ్యాడు. వాణ్ని చూడగానే నా కాళ్ళు గుట్టలు పడి పోయాయి! ఒక చేతిలో కత్తి, ఇంకో చేతిలో ఎవుడిదో తలకాయ! రాముడు ఎక్కడికి పోతున్నాడో, అసలా తలెవర్దో నాకు తెలీదు. నా కంటబడ్డ నేరానికి నే నిన్నాళ్ళూ గడగడలాడి చావాల్సొచ్చింది. రాముడన్నాడు — 'ఏయ్, పాపారావ్! ఇది మా సొంత యవారం. మా కచ్చలతో మేం కొట్టుకుంటాం, నరుక్కుంటాం! గంగిరెడ్డి తల నరికి వూరి చివర వూడల మర్రికి ఏలాడగడదా మనుకుండా! అంత పని జేసి నా కసి తీర్చుకుంట! ఈ రాస్యం ఎవుడి సెవులో నన్న పొక్కి న నీ తల కూడ ఇట్టనే నా చేతిలో కొస్తది! ఏల తెలీనట్టు ఉండిపో, ఇకెళ్ళు.'

రాముడు ఎన్నాళ్ళు తప్పించుకుని తిరి గినా చివరకు పోలీసులకు దొరకనే దొరి కాడు! కేసు నడుస్తున్నది. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతి కాను నిన్నటిదాకా. నిన్నటి పేపర్లో చూశారు కదా! రాముడికి యావ జ్జీవ జైలు శిక్ష పడింది. నా భయం వదలిపోయింది! బెంగ తొలగిపోయింది! రాత్రి పక్కకు పొర్లకుండా నిద్రపో యాను. ఇదంతా మీకు ముందే చెప్పే అవకాశం లేక, మీ మూర్ఖత్వాన్ని ఎదిరించే ధైర్యం ఉన్నా చేతకాని దద్ద మ్మలా తలొంచాల్సి వచ్చింది. డబ్బు ఖర్చయినందుకు విచారం లేదు నాకు. అనవసరంగా మామగారు, రత్తాలు కలిసి మీచేత నా ఒళ్ళంతా చితక బాదించి నందుకే ఒళ్ళు మండిపోతోంది! దయచేసి ఇకనైనా మీ భూత వైద్యం వట్టి బూటకమని తెలుసుకుని, జనాన్ని దోచు కోవటం మానేస్తే మంచిది. ఎటువంటి రోగాలకైనా అద్భుతమైన చికిత్సా విధానం ఉండగా, ప్రజల్లో ఉన్న మూఢ నమ్మకాన్ని ఈ విధంగా డబ్బు చేసు కోవటం చాలా నీచం. బతకటానికి అనేక మార్గాలున్నాయి—దుర్మార్గం ఒక్కటే కాదు, జోగులుగారూ!'' అని చడామడా వాయించి, చకచక డాబా మీదికి వెళ్ళిపోయాడు పాపారావు.

జోగులు కిమ్మనకుండా వీధి వాకిలి వైపు సాగిపోతుంటే, శంభయ్య, రత్తాలు ఒకరి ముఖా లొకరు చూసుకుంటూ ఉండిపోయారు శిలా ప్రతిమల్లా! ★


# లైసెన్సు అవసరం లేదు

గట్టిలోహంతో తయారుచేయబడి ఆధునిక టెక్నిక్ కలిగిన ఎగుమతి క్వాలిటీ 6 షాట్ ఆటోమేటిక్ రివాల్వర్. ఇది కనులు మిరు మిట్లు గొలిపే అగ్నిని, మరియు పిడుగుపాటు లాంటి ధ్వనిని రప్పిస్తుంది. ఇది మిమ్ములను ప్రమాదంనుండి, దొంగలు, క్రూరమృగాల బారినుండి కాపాడుతుంది.




ధర 75/- మాత్రమే. లెదర్ కేసు మరియు 300 బుల్లెట్లు ఉచితం. అదనపు బుల్లెట్లు నూటికి 5/- పోస్టేజి 10/- అదనం.

**STAR TRADING CO., (104)**
CHHAPATI ALIGARH (U.P.)